వర్ధంతికి రావాలని వినతి

ప్రదేశ్ గంగపుత్ర సంఘం మాజీ అధ్యక్షుడు ఎ.ఎల్.మల్లయ్య ప్రథమ వర్ధంతికి రావాలని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డికి ఆహ్వాన పత్రాన్ని ప్రదేశ్ గంగపుత్ర సంఘం యువజన విభాగం అధ్యక్షుడు అంబటి మల్లయ్య సుధాకర్ అందజేశారు. ఇందులో బీజేవైఎం సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్, డా. బి. లక్ష్మయ్య లు పాల్గొన్నారు. అనంతరం గంగపుత్ర సంఘం నూతన డైరీని కిషన్‌రెడ్డికి అందజేశారు.

– అంబర్‌పేట, ఫిబ్రవరి 13

16న కార్మిక సమ్మె

అంబర్‌పేట, ఫిబ్రవరి 13: చలో ఇందిరాపార్కు పేర ఈ నెల 16న చేపట్టిన కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సీఐటీయూ రూపొందించిన పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. సీఐటీయూ అంబర్‌పేట జోన్ కన్వీనర్ రాములు ఈ సందర్భంగా మాట్లాడారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి మున్సిపల్ కార్మికులను పర్మనెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలకు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.మహేందర్, బి.సుబ్బారావు, జయశ్రీ, లలిత, నాగరాజు, ఉమా తదితరులు పాల్గొన్నారు.

సభకు తరలివెళ్లే బస్సును జెండాను ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

నల్లగొండ సభా వేదిక వద్ద బీఆర్ఎస్ శ్రేణులతో ముషీరాబాద్ ఎమ్మెల్యే గోపాల్

నల్లగొండ సభకు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

కృష్ణాజలాల పరిరక్షణ కోసం ఎంతకైనా తెగిస్తాం

ముషీరాబాద్, అంబర్‌పేట, కవాడిగూడ, కాచిగూడ, చిక్కడపల్లి, మెహిదీపట్నం, ఫిబ్రవరి 13: నల్లగొండలో మంగళవారం తలపెట్టిన బీఆర్ఎస్ బహిరంగ సభకు కవాడిగూడ, భోలక్‌పూర్ డివిజన్‌ల నుంచి వందలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లారు. ముందుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠా జైసింహ భోలక్‌పూర్‌లోని ఘంటసాల గ్రౌండ్స్ ఎదుట ఆర్టీసీ బస్సును బీఆర్ఎస్ జెండాను ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భోలక్‌పూర్, కవాడిగూడ బీఆర్ఎస్ అధ్యక్షులు వై. శ్రీనివాస్‌రావు, వల్లాల శ్యామ్‌యాదవ్, సీనియర్ నాయకుడు సుధాకర్ గుప్తా, ముచ్చకుర్తి ప్రభాకర్, వల్లాల శ్రీనివాస్‌యాదవ్, రహీం, వాహ బ్, గుండా ఉమాకాంత్ ముదిరాజ్, దీన్‌దయాళ్‌రెడ్డి, దినేశ్, మున్వన్‌చాంద్, ఆర్. రాజే శ్, శ్రీకాంత్, ఎ. శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

☛ నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన బహిరంగ సభకు మంగళవారం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. అడిక్‌మెట్, రాంనగర్, ముషీరాబాద్ డివిజన్‌ల నుంచి ప్రత్యేక బస్సులు, కార్లలో బహిరంగ సభకు బయలు దేరగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ జెండా ఊపి ర్యాలీలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కృష్ణాజలాల పరిరక్షణకు ఎంతకైనాతెగిస్తామని అన్నారు. కేఆర్ఎంబీకి ఔట్‌లెట్స్ అప్పగించడంపై రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పకుండా నీచ రాజకీయాలకు పాల్పడుతుందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు బి.శ్రీనివాస్‌రెడ్డి, కె సురేందర్, సయ్యద్ అస్లాం, శ్రీధర్‌చారి, శంకర్ ముదిరాజ్, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, ముచ్చకుర్తి ప్రభాకర్, రవియాదవ్, ప్రేమ్‌కుమార్, ధర్మ, హరీశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

☛ రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, పాలనపై ప్రజలు నీరాజనం పలుకుతున్నారని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ఛలో నల్లగొండ బహిరంగ సభకు ఎమ్మెల్యే కాలేరు ఆధ్వర్యంలో కాచిగూడ డివిజన్ నుంచి వందలాది మంది నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. డివిజన్ అధ్యక్షుడు ఎర్ర భీష్మాదేవ్, శ్రీకాంత్‌యాదవ్, తుమ్మల నర్సింహారెడ్డి, సత్యనారాయణ, బి. కృష్ణాగౌడ్, మహేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

☛ బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లాలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు అంబర్‌పేట నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ నేతృత్వంలో నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్లల్లో ర్యాలీగా వెళ్లారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ పార్టీ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో నాయకులు పి.గెల్వయ్య, మిర్యాల రవీందర్, టి.రమేశ్, స్వరూప, ప్రసూన, జె. బాలరాజు, స్వామి, కెంచె మహేశ్, జ్ఞానేశ్వర్, శివ, బంగారు శ్రీనివాస్, రాములు, సునీల్, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

☛ కృష్ణానదీ జలాల్లో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం పార్టీ అధినేత కేసీఆర్ మంగళవారం తల పెట్టిన నల్గొండ బహిరంగ సభకు ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జయసింహ నేతృత్వంలో గాంధీనగర్ డివిజన్ నుంచి పెద్ద ఎత్తున్న పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధంగా రాంగనగర్ డివిజన్‌బాగ్ లింగంపల్లి నుంచి పార్టీ శ్రేణులు బహిరంగ సభకు బయలు దేరారు.

☛ నల్గొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కృష్ణాజలాలపై తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన మాజీ సీఎం కేసీఆర్ బహిరంగ సభకు నాంపల్లి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మెహిదీపట్నం ఎల్ఐసీ పార్కు నుంచి నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ నేతృత్వంలో పార్టీ నాయకులు వెళ్లారు. సి. సంజయ్, యూసుఫ్, చెన్నబత్ని లక్ష్మీనారాయణ, నవీన్, దయానంద్, మురళీధర్, మోహన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ సభకు తరలివెళ్తున్న బాగ్‌అంబర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ నాయకులు

బహిరంగ సభకు తరలివెళ్లిన కాచిగూడ అధ్యక్షుడు ఎర్ర భీష్మాదేవ్, కార్యకర్తలు

సీఎంని కలిసిన కాంగ్రెస్ నేత శంకర్

గ్రేటర్ హైదరాబాద్ నగర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుర్రం శంకర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన చిన్నకుమారుడు మహేశ్ వివాహానికి హాజరు కావాలని కోరారు.

– చిక్కడపల్లి, ఫిబ్రవరి 13

వైభవంగా భారతీయ కళా వైభవం

రవీంద్రభారతి, ఫిబ్రవరి13: సిరాజ్ డ్యాన్స్ ఆర్ట్స్ అకాడమీ, నటరాజ నాట్యాల య వారి ఆధ్వర్యంలో భారతీయ కళా వైభవం మంగళవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా డా.స్పందన రెడీయో జాకి, యాంకర్, నటులు వెనుశ్రావణ, రాజు, మణి హాజరై చిన్నారులకు బెస్ట్ టాలెంట్ అవార్డులను అందజేశారు. అతిథులకు కళా, సేవానంది పురస్కారాలతో మాస్టర్ సిరాజ్ మాస్టర్, ప్రవీణ్ సన్మానించారు.

సరోజినీదేవి 145వ జయంతి

నాంపల్లి నియోజకవర్గం మెహిదీపట్నంలోని సరోజినీదేవి కంటి ఆస్పత్రిలో మంగళవారం సరోజినీదేవి 145వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజలింగం, ఆర్ఎంఓ డాక్టర్ నజాఫీ బేగం తదితరులు పాల్గొని సరోజినీదేవికి నివాళులర్పించారు.

– మెహిదీపట్నం ఫిబ్రవరి 13

ప్రపంచ రేడియో దినోత్సవం

బాగ్‌లింగంపల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ డిగ్రీ కళాశాలలో జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఆకాశవాణి కేంద్రంలోని సెమినార్‌హాల్‌లో 'రెడియో దినోత్సవం' నిర్వహించారు. స్టేషన్ డైరెక్టర్ ఉదయ శంకర్ విద్యార్థులకు అనేక విషయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

– చిక్కడపల్లి, ఫిబ్రవరి 13

గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నెల 16న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని హింద్ మజ్దూర్ సభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బ రామారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ముషీరాబాద్ చౌరస్తాలో హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్ ప్రచార వాల్‌పోస్టర్‌ను ఆయన కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. హెచ్ఎంఎస్ గ్రేటర్ అధ్యక్షుడు మహ్మద్ అహ్మద్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

– కవాడిగూడ, ఫిబ్రవరి 13

నేను నా రచనలు..

స్త్రీవాద రచయిత్రులు తమ అస్థిత్వం, సంఘర్షణలను ఆధారంగా చేసుకుని చేసిన రచనలే ఎక్కువగా ఉన్నాయని ప్రముఖ కవయిత్రి శీలా సుభద్రాదేవి అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్వహణలో కొనసాగుతున్న ప్రఖ్యాత కవి రచయితల స్వీయ సాహిత్య, జీవిత విశేషాల ప్రసంగపరంపరలో భాగంగా 'నేను నా రచనలు'అనే అంశంపై మంగళవారం సుభద్రాదేవి ప్రసంగించారు. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య, ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎ.సిల్మానాయక్ పాల్గొన్నారు.

– తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 13

సఫాయి కర్మచారీల కృషి అభినందనీయం

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 13: పరిసరాల పరిశుభ్రతే ధ్యేయంగా సఫాయి కర్మచారీలు నిరంతరం కృషి చేయడం అభినందనీయమని న్యూఢిల్లీ భారత ప్రభుత్వ సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ ఎం. వెంకటేశ్ అన్నారు. మంగళవారం ఆయన ఉస్మానియా దవాఖానను సందర్శించారు. ఈ సందర్భంగా సఫాయి కర్మచారీలతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సఫాయి కర్మచారీల హక్కులు, ప్రయోజనాల గురించి వివరించి, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సఫాయి కర్మచారీ కమిషన్ చైర్మన్ ఎం.వెంకటేశ్‌ను దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దవాఖాన సీఎస్ అడ్మిన్ ఆర్ఎంవో–1 డాక్టర్ శేషాద్రీ, ఏడీ నెఫ్రూ నాయక్, అనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ పాండునాయక్, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ క్యూపీఎంఎస్ ప్రతినిధులు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ ఎం. వెంకటేశ్ తదితరులు

స్వయం సిద్ధ గ్రంథావిష్కరణ

ముషీరాబాద్, ఫిబ్రవరి 13: వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో స్వయంసిద్ధ, డయాస్పోరా తెలుగు కథానిక–23, అమెరికా కాకరకాయ కథలు, అర్ధ శతాబ్దిలో అమెరికా తెలుగు కథలు గ్రంథావిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు తనికెళ్ల భరణి, పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, సినీ గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరావు పాల్గొని నాలుగు గ్రంథాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్త వోలేటి పార్వతీశం, వంగూరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వంగూరి చిట్టెన్ రాజు, కడిమిళ్ల వరప్రసాద్, సి.మృణాళిని, శ్రీదేవి మురళీధర్, వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా మేనేజింగ్ ట్రస్టీ వంశీ రామరాజు, రాధిక, తెన్నేటి సుధాదేవి, శైలజ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాన్ని ఆవిష్కరించిన సినీ నటుడు తనికెళ్లభరణి, కొలకలూరి ఇనాక్ తదితరులు

రాష్ట్ర వైద్య మండలి సంచలనాత్మక నిర్ణయం

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 13 : తెలంగాణ వైద్య మండలికి నూతనంగా ఎన్నికైన సభ్యులు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని నేరవేర్చడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి చైర్మన్ డాక్టర్ మహేశ్‌కుమార్ తెలిపారు. వైద్య మండలిలో రిజిస్ట్రేషన్, రెన్యువల్ వంటి అనేక కార్యకలాపాలకు చెల్లించే రుసుమును సగానికి తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేయండం జరిగిందని అన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో వైద్య మండలికి చెల్లించవలసిన ప్రతి రుసుము అధికంగా ఉందని అన్నారు.వైద్య విద్యార్థుల వద్ద అంత అధిక మొత్తంలో డబ్బులను తీసుకోవడం సమంజసం కాదనే ఉద్దేశంతో ఫీజు తగ్గిస్తున్నట్లు సర్వ సభ్య సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్య మండలి చైర్మన్ డాక్టర్ మహేశ్‌కుమార్

తెలుగు సాహిత్యంలో 'మేరు శిఖరం రవ్వా శ్రీహరి'

కవాడిగూడ, ఫిబ్రవరి13: వెనకబడిన కులాలు పైకి రావాలంటే చదువులో ముందుండాలని రవ్వా శ్రీహరి నేర్పిన పాఠం విద్యార్థులు ఎప్పటికీ మరిచిపోరని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం హైదరాబాద్ బుక్ ఫెయిర్ ప్రాంగణంలో 'రవ్వా శ్రీహరి రచనలు–విహంగ వీక్షణం'అన్న అంశపై చర్చాకార్యక్ర మం జరిగింది. ప్రొఫెసర్ దార్ల వెంకటేశ్వరు ఈ సభకు అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో మసన చెన్నప్ప ,తెలుగు అకాడమీ మాజీ సంచాలకులు ప్రొఫెసర్ కే యాదగిరి, డాక్టర్ ఎస్. రఘు, హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు జూలూరి గౌరీశంకర్, సెక్రెటరీ ఆర్. వాసు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ దార్ల కటేశ్వర్లు...

దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీగా ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెహిదీపట్నం ఫిబ్రవరి 13 : దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీగా ఉదయ్‌కుమార్‌రెడ్డిని నియమించారు. ఇక్కడ పని చేస్తున్న బాలస్వామిని జనవరి 5వ తేదీన ప్రభుత్వం బదిలీ చేయగా అప్పటి నుంచి దక్షిణ మండలం డీసీపీ సాయిచైతన్య అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయ్‌కుమార్ రెడ్డిని ప్రభుత్వం కొత్త డీసీపీగా నియమించగా బుధవారం పదవీబాధ్యతలను చేపట్టనున్నారు.

భార్యను కొట్టినందుకు జైలు

అబిడ్స్, ఫిబ్రవరి 13 : భార్యను వేధిస్తున్న ఓ వ్యక్తిని మంగళ్‌హాట్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. శివాలయం బస్తీలో నివసించే విజయ్‌సింగ్ (35) ప్రైవేటు ఉద్యోగి. ఇతను భార్య 8 నెలల గర్భంతో ఉన్నప్పటికీ తీవ్రంగా కొట్టాడు. దీంతో ఆమెకు అబార్షన్ అయ్యింది. పోలీసులకు ఫిర్యాలు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు విజయ్ సింగ్‌ను జైలుకు పంపారు.

మేరు కులస్తులను బీసీ-ఏ లో చేర్చాలి

అబిడ్స్, ఫిబ్రవరి13 : దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడిచినా తమ కులస్తులు ఇంకా సమస్యల వలయంలోనే కొట్టుమిట్టాడుతున్నారని మేరు యువజన సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మేరు యువజన సంఘం అధ్యక్షుడు పొల్కం శ్రీనివాస్ మేరు మాట్లాడు తూ.. బీసీ–డి లో ఉన్న తమ కులాన్ని బీసీ–ఏ లోకి మార్చి న్యాయం చేయాలన్నారు. తమకు అందజేస్తున్న కుల ధృవీకరణ పత్రంలో క్రమ సంఖ్య–5, చిప్పోలు అని ఇస్తున్నారని దీనిని కరెక్షన్ చేయాలని అన్నారు.

అనాథ బాలికలకు చేయూత

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 13. పద మూడేళ్ల క్రితం తల్లిని, ఇటీవలే తండ్రిని కోల్పోయి అనాథలైన బాలికలకు టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ ఆర్థిక సహాయాన్ని అందించారు. నమస్తే తెలంగాణ దినపత్రిక కరీంనగర్ ఎడిషన్‌లో ఈ బాలికలు విధి వంచితులు అనే శీర్షికన ప్రచురితమైన వార్తకు స్పందించిన ఆయన అసద్ అన్వర్ మోమెరియల్ ట్రస్టు ద్వారా కరీంనగర్ జిల్లా వెంకట్రావుపల్లికి చెందిన అనాథ బాలికలు అక్షర, కుమారి కృషితలకు రూ. 10వేల నగదును అందజేశారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే.లక్ష్మణ్

కవాడిగూడ, ఫిబ్రవరి 13: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని రాజ్యసభ సభ్యుడు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కే.లక్ష్మణ్ అన్నారు. మంగళవారం కవాడిగూడ డివిజన్ దోమలగూడలోని జ్యోతినగర్‌లో మాజీ కార్పొరేటర్ టి. రవీందర్ ఆధ్వర్యంలో బూత్ అభియాన్ సంపర్క్ లో భాగంగా 42వ బూత్ పరిధిలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ఆయన స్థానిక కార్పొరేటర్ గోడ్చల రచనశ్రీతో కలిసి ఇంటింటికీ వివరించారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ సమక్షంలో బీజేపీలో చేరారు. కవాడిగూడ బీజేపీ అధ్యక్షుడు ఎంసీ మహేందర్‌బాబు, ప్రధాన కార్యదర్శి ఏ. ప్రభాకర్, సీనియర్ నాయకుడు సలంద్రి శ్రీనివాస్ యాదవ్, ఆర్. రాజాగౌడ్, రాష్ట్ర నాయకుడు జి. వెంకటేశ్, కుమార్‌గౌడ్, జ్యోతినగర్ బస్తీ అధ్యక్షుడుస్వామి, ప్రధాన కాన్యదర్శి రవి చారి, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను వివరిస్తున్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్

అక్రమ నిర్మాణం కూల్చివేత

అంబర్‌పేట, ఫిబ్రవరి 13: నల్లకుంట టీఆర్టీలో అక్రమ నిర్మాణాన్ని జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు మంగళవారం కూల్చివేశారు. టీఆర్టీ క్వార్టర్స్ 365, 366లో వినోద్‌కుమార్ అనే బిల్డర్ షిల్ట్ ప్లస్ రెండు అంతస్తులు నిర్మించడానికి పర్మిషన్ తీసుకొని ఐదు అంతస్తులు నిర్మించారు. పైన మూడు అంతస్తులకు అనుమతి లేదు. అక్రమంగా నిర్మా ణం చేశాడు. ఈ విషయమై టౌన్‌ప్లానింగ్ అధికారులు అతనికి నోటీసులు ఇచ్చారు. వాటికి స్పందించకపోవడంతో అనుమతి లేకుండా నిర్మించిన అంతస్తులను టౌన్‌ప్లానింగ్ ఏసీపీ వీరస్వామి, సిబ్బందితో కలిసి కూల్చివేశారు.

19 నుంచి సెల్ట్ తరగతులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 13 : ఉస్మానియా యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ (సెల్ట్)లో ఈ నెల 19 నుంచి తరగతులను నిర్వహించనున్నట్లు సెల్ట్ డైరెక్టర్ ప్రొఫెసర్ సవిన్ సౌడ ఒక ప్రకటనలో తెలిపారు. 'ఎ సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఇంగ్లిష్ కమ్యూనికేషన్ స్కిల్స్ అండ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ' పేరుతో ఆఫ్‌లైన్‌లో నిర్వహించే రెండు నెలల కోర్సుకు ప్రతి రోజూ ఉదయం ఆరున్నర నుంచి ఎనిమిదిగం టల వరకు ప్రత్యేక బ్యాచ్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 79 89903 001 నంబర్‌లో సంప్రదించాలి.

అభివృద్ధి పనులు పరిశీలన

మెహిదీపట్నం ఫిబ్రవరి 13: కార్వాన్ నియోజకవర్గంలోని నానల్‌నగర్‌లో అభివృద్ధి పనులు చురుకు గా కొనసాగుతున్నాయి. మంగళవారం నానల్‌నగర్ డివిజన్ హకీంపేట్‌లో జరుగుతున్న 900ఎంఎం డయా ఆర్సీసీ ఎన్‌పీ3 పైప్‌లైన్ పనులను కార్వా న్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ పరిశీలించారు. కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ పాల్గొన్నారు.

కవాడిగూడ ముగ్గుబస్తీలో పవర్ బోర్‌ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ తదితరులు

బస్తీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

కవాడిగూడ/ముషీరాబాద్/చిక్కడపల్లి, ఫిబ్రవరి 13: హైదరాబాద్ నగరంలోని బస్తీలు, కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయనున్నట్లు కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తెలిపారు. నగరాభివృద్ధికి కేంద్రం తరపున అన్ని రకాలుగా చేయూతనందిస్తున్నామని అన్నారు. మంగళవారం ఆయన ఎంపీ లక్ష్మణ్‌తో కలిసి విద్యానగర్ ప్రభుత్వ పాఠశాలలో బోర్‌వెల్, ప్రత్యేక షెడ్ పనులను ప్రారంభించారు. బీజేపీ నాయకులు రామేశ్ రామ్, కౌండిన్య ప్రసాద్, ర్యాగటి నరేశ్, శేష సాయి విశ్వనాథశాస్త్రి, కిశోర్ పాల్గొన్నారు.

కవాడిగూడ డివిజన్‌లోని ముగ్గుబస్తీలో జలమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పవర్ బోర్‌ను కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కే లక్ష్మణ్, స్థానిక కార్పొరేటర్ గోడ్చల రచనశ్రీ కలిసి ప్రారంభించారు. జీహెచ్ఎంసీ సర్కిల్–15 డీఎంసీ తిప్పర్తి యాద య్య, జలమండలి డీజీఎం కార్తిక్‌రెడ్డి, మేనేజర్ ప్రసాద్‌బాబు, జీహెచ్ఎంసీ డీఈ సన్ని, ఏఎంహెచ్ఓ డాక్టర్ మైత్రేయి, తాసీల్దార్ వెంకటలక్ష్మి, బీజేపీ నాయకులు రమేశ్‌రామ్ పాల్గొన్నారు.

లంబాడితండ బస్తీలో ఎంపీ నిధులతో వేసిన పవర్ బోర్, వాటర్ ట్యాంకులను బుధవారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్‌తో కలిసి ప్రారంభించారు. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, డీఎంసీ తిప్తి యాదయ్య, స్థానిక డివిజన్ కార్పొరేటర్ రవిచారి, పూసరాజు, రమేశ్ రామ్, పార్థసారథి పాల్గొన్నారు.

కార్మికులు దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొనాలి

కాచిగూడ, ఫిబ్రవరి 13: కేంద్ర ప్రభుత్వం కార్మికులపై అవలంభిస్తున్న కుట్రపూరిత విధానాలను కార్మికలోకం తిప్పికొట్టాలని పలు కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. బీడీటీఈయూ(బీఆర్‌టీయూ), బీడీటీఈయూ(సీఐటీయూ)సంఘాల ఆధ్వర్యంలో కార్మికులతో మంగళవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ.. ఈ నెల 16న నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీడీటీఈయూ(బీఆర్‌టీయూ) అధ్యక్షుడు వి. దానకర్ణాచారి, బీడీటీఈయూ(సీఐటీయూ)అధ్యక్షుడు బాపురావు, శ్రవణ్, సత్తయ్య, సురేందర్, శంకర్, సుధీర్‌రెడ్డి, మురళి, కిరణ్, కిశోర్, రాజు, శ్రీలక్ష్మి, ప్రకాశ్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సరోజినీనాయుడు జయంతి వేడుకలు

సులోచనా మాథుర్‌ను వనితా పురస్కారంతో సన్మానించిన నిర్వాహకులు

అబిడ్స్, ఫిబ్రవరి13: సరోజినీనాయుడు 145వ జయంతి వేడుకలను పురస్కరించుకొని సరోజినీన